


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



సిద్దిపేట

20

సోమవారం 1 జనవరి 2018



నయా జోష్..

- 2018 సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు
- తెల్లవారుజాము వరకు వేడుకలు
- 2017కు వీడ్కోలుగా విందు, మందు
- జోరుగా మద్యం, మాంసం విక్రయాలు

HAPPY NEW YEAR
2018



4



కమిషనరేట్ కార్యాలయంలో
కమాండ్ కంట్రోల్ రూంను తిలకిస్తున్న డీజీపీ

సమాజాభివృద్ధికి శాంతి భద్రతలు పునాది


- పోలీసు సేవలపై థర్డ్ పార్టీ సర్వే
- సిద్దిపేట జిల్లా పోలీసుల పనితీరు బాగుంది
- డీజీపీ మహేందర్‌రెడ్డి

4

దేశమంతా చూసేలా..

రెండు వేల 'డబుల్' ఇళ్ల నిర్మాణ ఖ్యాతి సిద్దిపేటకే

- ఏప్రిల్‌లో పేదలకు అందజేస్తాం
- అద్భుతాల పట్టణంగా తీర్చిదిద్దుకున్నాం
- ప్రజల భాగస్వామ్యంతోనే సాకారం
- క్లాక్ టవర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తన్నీరు మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేటలో
క్లాక్‌టవర్‌ను
ఆవిష్కరించిన
మంత్రి హరీశ్‌రావు,
నాయకులు

కాళేశ్వరంతోనే మన బతుకుదెరువు

- నారాయణపేటలో మండలస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు
- గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రతిభతోనే ఉన్నతస్థాయికి

- హెచ్‌సీఏ సేవలను వినియోగించుకోవాలి
- 15 రోజుల్లో మినీస్టేడియంలో ఫ్లడ్‌లైట్లు : మంత్రి

5



విశ్వవ్యాప్తంగా జరుపుకునే ఒకే ఒక పండుగ

నూతన సంవత్సరం


కొమురవెల్లి రూరల్: కొత్తసంవత్సరం కొత్త ఆశలతో, కొంగొత్త ప్రణాళికలతో మరో మారు ముందుకు వచ్చింది.పాత సంవత్సరంలోని తప్పులను సవరించడానికి, 2018 ప్రారంభమయింది. పన్నెండు నెలల వయసున్న 2017కు వీడ్కోలు పలుకుతూ నవ ఆంగ్ల సంవత్సరం పురుడు పోసుకుంది. ప్రాంతాలు, రాష్ట్రాలు, జాతులు, మతాల ఆధారంగా నూతన సంవత్సరాలు విడివిడిగా ఉన్నా ఈ ఆంగ్ల నూతన సంవత్సర వేడుక మాత్రం ప్రపంచవ్యాప్తంగా అంగరంగవైభవంగా జరుపుకోవడానికి రంగం సిద్ధమైంది. క్రీస్తుశకం 1600 సంవత్సరంలో స్కాట్లాండ్ మొట్ట మొదటిసారిగా ఈ వేడుకను నిర్వహించింది. అది మొదలు ప్రపంచ వ్యాప్తంగా ప్రతియేటా ఈ ఉత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. సరిగ్గా మధ్య రాత్రి పన్నెండు గంటలకు, రంగురంగుల దీపకాంతులు వెదజల్లే బాణసంచా పేల్చి, సన్నిహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడం సంప్రదాయంగా వస్తోంది. కొత్త క్యాలెండర్ ప్రారంభమయ్యే ఈ సంవత్సరానికి సంబంధించిన కొన్ని విశేషాలు చూద్దాం

- మొదట తయారుచేసిన క్యాలెండర్‌లో 304 రోజులు పదినెలలుగా విభజింపబడి ఉండేవి. అవి మార్టియస్, ఏప్రిలిస్, మేలిస్, జూనియస్, క్వింటిలిస్, సెక్సిటిలిస్, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసింబర్. జనవరి,మార్చి నెలలను ఆ తరువాత కలిపారు.
- రోజులు, వారాలు, నెలలను గురించిన సమాచారాన్ని అందించే క్యాలెండర్ అనే పదం రోమన్ పదానికి పిలవడం, నమోదు చేయడం అని అర్థం. చంద్రుని ఆగమనాన్ని ఆధారంగా చేసుకొని కాలెండర్ తయారుచేసారనేది ఒక నమ్మకం.
- అదనంగా వచ్చే రోజును సవరించడానికి ఆగస్టన్ అనే వ్యక్తి ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఫిబ్రవరిలో 29రోజులను చేర్చి, లీపు సంవత్సరంగా పేరు పెట్టాడు.
- రెండు తలలు గల జానస్ అనే రోమన్ దేవుడిని గుర్తు చేస్తూ జనవరి, ఫిబ్రూ అనే పండగ జరిగే సమయం కనుక ఫిబ్రవరి, మార్స్ అనే దేవత ప్రీతికరం కాబట్టి మార్చ్, తెరుచుకొను అనే ఆర్థాన్నిచ్చే అపిరైర్ అనే లాటిన్ పదం భూమికగా ఏప్రిల్, మయా అనే రోమన్ దేవత పేరు మీద మే, జీవించాలని ఆశీర్వదించే జునో అనే దేవత గుర్తుకోసం జూన్, జులై, ఆగస్టన్ అనే రాజు జ్ఞాపకార్థం ఆగస్ట్, రోమన్ భాషలో అంకెలైన సెప్టమ్, ఆక్టో, నోవెమ్, డీసెమ్ అనే పదాల మీదుగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ లుగా సంవత్సరంలోని నెలలకు పేరుపెట్టారు.
- గ్రహాలస్థితిని అనుసరించి నెలలోని వారాలకు పేరుపెట్టడం జరిగింది. సూర్యుడి రోజును సండేగా, చంద్రుడి రోజు మండేగా, అంగారకుడికి సంబంధించి ట్యూస్ డేగా,బుధుడికి సంబంధించి వెన్నస్ డేగా, గురుగ్రహానికి సంబంధించి థర్స్ డేగా, శుక్రుడికి ఫ్రై డేగా, శనికి సంబంధించి సాటర్ డేగా పిలిచారు.
- ఇంగ్లీషు క్యాలెండర్ ప్రకారం జనవరితో మొదలయ్యే నూతన సంవత్సరం, హిందూ మతానికి ఉగాదితో మొదలయ్యే చైత్రమాసంతోనూ, ముస్లిం సోదరులకు మొహర్రం నెలతోనూ ప్రారంభమవుతుంది.
- భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శించే భారతదేశంలో వేరు వేరు ప్రాంతాల్లో, వేరు వేరు సమయాల్లో, వేరు వేరు పేర్లతో నూతన సంవత్సరం ప్రారంభం కావడం విశేషం. సూర్య చంద్రుల చలనాల ఆధారంగా ఈ సమయ సందర్భాలు నిర్ణయింపబడ్డాయి.

వివిధ రాష్ట్రాల్లో నూతన సంవత్సరాలిలా..

- కేరళ, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌ల్లో ఉగాదిగా,
- మహారాష్ట్ర, గోవా, కొంకణ్‌ల్లో గుడి పడ్వాగా,
- మణిపూర్‌లో చెవియోబాగా,
- కాశ్మీర్ లో నవ్‌దేశ్‌గా,
- జమ్ములో నవ్‌రాత్ర్‌గా
- సింధూలో చేటిచంద్‌గా,
- ఉత్తర మధ్య భారతంలో వైశాఖీగా,
- అస్సాంలో రంగలి బాహూగా,
- తమిళనాడులో చితిరాయ్ విషుగా,
- ఒడిస్సాలో బిషువీగా,
- బెంగాల్‌లో పోయిలా బోయిషక్‌గా
- గుజరాత్‌లో బెస్తు వారస్‌గా

సిద్దిపేట, డిసెంబరు 31: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా 2018 సంవత్సరానికి సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన కొర్తివాడ రాజేందర్ ఎన్నికయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


మల్కాపూర్‌లో రాక్‌గార్డెన్

అభివృద్ధికి కేరాఫ్ మల్కాపూర్

- స్ఫూర్తిదాయకంగా యువకుల ఉత్సాహం
- 100 వారాల స్వచ్ఛభారత్ దీక్ష పూర్తి
- మారిపోయిన గ్రామ రూపురేఖలు

తూప్రాన్‌రూరల్, డిసెంబరు 31: తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ గ్రామం ప్రజల సమష్టి కృషి, అదికారుల ప్రోత్సాహంతో ఆదర్శంగా ఎదుగుతున్నది. గ్రామాభివృద్ధిలో యువకుల పాత్ర ఎంతో కీలకంగా పని చేస్తోంది. మేకిన్ మల్కాపూర్ యూత్ ఈ ఏడాది 100వారాల పాటు స్వచ్ఛ భారత్ దీక్షను చేపట్టి విజయవంతం చేశారు. నూరు వారాల పండుగ కార్యక్రమానికి కలెక్టర్ భారతి హోజరై యువకులను సన్మానించారు. రిపబ్లిక్ డే మల్కాపూర్‌కు జిల్లా స్థాయి అవార్డు దక్కింది. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న యువకులకు ఉమ్మడి జిల్లా బెస్ట్ యూత్ అవార్డు లభించింది. యువకులు సొంత ఖర్చులతో ఈ యేడు గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన ఓ దాత వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు తక్కువ ధరకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తున్నారు. ప్రజలు సేద తీర్చుకోవడానికి చక్కని రాక్ గార్డెన్ రూపు దిద్దుకుంది. అక్టోబరులో మంత్రి హరీశ్‌రావు, ఉప సభాపతి పద్మారెడ్డి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి గ్రామాన్ని సందర్శించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ యేడాదిలోనే కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శులు సురభి రాయ్, హిమాన్షు, సహాయ కార్యదర్శి బాల ప్రసాద్, ట్రెయినీ ఐఏఎస్ అధికారుల బృందం, ఉత్తరప్రదేశ్ ప్రత్యేక అధికారుల బృందం గ్రామాన్ని సందర్శించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 900 మంది సర్పంచులు, అధికారులు గ్రామాన్ని సందర్శించారు. జిల్లాలో బ్యాటరీతో నడిచే చెత్తబండ్లను కలెక్టర్ ఈ గ్రామం నుంచే ప్రారంభించారు. 2015లో గ్రామజ్యోతి కమిటీల ఏర్పాటుతో గ్రామం రూపురేఖలు మారడం మొదలయింది. అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని వరుస సమావేశాల ఏర్పాటుతో ప్రజల్లో మార్పు తెచ్చారు. ప్రజలంతా కలిసి మిషన్ భగీరథ కార్యక్రమం కింద శ్రమదానంతో ఊరంతా ఒక్కరోజులోనే పైపులు వేసి ఇంటింటికీ నల్లా కనెక్షన్లను ఇచ్చారు. మరుగుదొడ్లను, ఇంకుడు గుంతలను నిర్మించుకోవడంలో ఆదర్శంగా నిలిచారు

సమాజాభివృద్ధికి శాంతి భద్రతలు పునాది

- పోలీసు సేవలపై థర్డ్ పార్టీ సర్వే
- సిద్దిపేట జిల్లా పోలీసుల పనితీరు బాగుంది
- డీజీపీ మహేందర్‌రెడ్డి

సిద్దిపేట , డిసెంబరు 31 : సమాజాభివృద్ధికి శాంతిభద్రతలు పునాదిలాంటివని డీజీపీ మహేందర్‌రెడ్డి చెప్పారు. ఆదివారం మధ్యాహ్నం సిద్దిపేట శివారులోని ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసు అధికారులతో సమావేశమైన తర్వాత విలేకరులతో మాట్లాడారు. 2018లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పీపుల్స్ ఫ్రెండ్లీ విధానాన్ని ప్రవేశపెట్టడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలు బాగున్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజల భద్రత, ధన, మాన, ప్రాణాలకు రక్షణ ముఖ్యమన్నారు. అందుకోసం పోలీసు వ్యవస్థలో ఏ మార్పులు చేయాలి, ఎలా చేయాలి, ఎలా అమలు పరచాలి అన్నది చర్చించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మూడున్నరేళ్లుగా పోలీసు వ్యవస్థను ఎంతో బలోపేతం చేశారని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణలో దిశ దశ నిర్దేశించారని చెప్పారు. ఫలితంగానే దేశంలోనే తెలంగాణ పోలీసు నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ఇంకా ముందుకు తీసుకెళ్లి ప్రజల హృదయాలలో పోలీసులు చిరస్థాయిగా నిలవాల్సి ఉందన్నారు. ధనిక, బీద తేడా లేకుండా ప్రజల ఆత్మగౌరవం దెబ్బతినకుండా అందరికి సమాన సేవలు అందిస్తామన్నారు. తరచుగా సిటిజన్స్ ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు థర్డ్ పార్టీ సర్వే చేయిస్తామన్నారు. వారిచ్చిన సమాచారం మేరకు సంబంధిత అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటామన్నారు. నాణ్యమైన సేవలందించి ప్రజల విశ్వాసం చూరగొనడమే 2018లో తెలంగాణ పోలీసులక్ష్యమన్నారు. ప్రజలు యూనిఫామ్ లేని పోలీసులైతే పోలీసులు యూనిఫామ్ సిటిజన్‌లు అని చెప్పారు. ఈ బృహత్తర కార్యక్రమం అమలుకు పోలీసు శాఖలోని ఉన్నతాధికారుల నుంచి హోంగార్డు వరకు అందరూ పాలు



సమావేశంలో మాట్లాడుతున్న డీజీపీ

పంచుకోవాలని సూచించారు.ప్రపంచ స్థాయిలోనే మంచి పోలీసు వ్యవస్థగా 2018లో రూపుదిద్దుకోవాలన్నారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో పోలీసుల పనితీరు బాగుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చక్కగా వినియోగించుకుంటున్నారని చెప్పారు. దాన్ని మరింత అభివృద్ధి పరుచుకోవాలన్నారు. ప్రజలు, పోలీసులు సమిష్టిగా పనిచేసినపుడే పోలీసుల పాత్ర విజయవంతమమతుందన్నారు.

కమిషనరేట్ పరిశీలన

డీజీపీ మహేందర్‌రెడ్డి మొదల పొన్నాల శివార్లలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. అక్కడ వారికి మర్యాద పూర్వకంగా పుష్ప గుచ్ఛాన్ని పోలీసు కమిషనర్ శివకుమార్ అందజేశారు. అనంతరం దుద్దెడ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ కార్యాలయం పనులను పరిశీలించారు. అక్కడి నుంచి సిద్దిపేట పోలీసు కమిషరేట్ కార్యాలయానికి వచ్చి అన్ని విభాగాలను చూశారు. రిసెప్షన్ సెంటర్‌లో ఉన్న మహిళా కానిస్టేబుల్‌తో ఏ విధమైనా దరఖాస్తులు వస్తున్నాయి, వాటిని ఎలా ఆన్‌లైన్ చేస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించారు. ఈ గది నుంచి అనుసంధానం చేసిన సీసీ కెమెరాలు, ఇంటి గ్రేటెడ్ ట్రాఫిక్ సిగ్నల్స్, ర్యాపిడ్ కాప్, మెసేజ్ బోర్డ్ , పబ్లిక్ అనౌన్స్ మెంట్ విధానం గురించి సీపీ శివకుమార్ డీజీపీకి వివరించారు. జిల్లాలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసులు చేదిస్తున్నందుకు కమిషనరేట్ పోలీసులను డీజీపీ అభినందించారు. అనంతరం ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసు అధికారులతో డీజీపీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలో 2017లో నమోదైన కేసులు, నూతన టెక్నాలజీ గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను సీపీ శివకుమార్ అందించారు. తర్వాత డీజీపీ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై కమ్యూనిటీ పోలీసింగ్, ఫ్రెండ్లీ పోలిసింగ్‌గా ముందుకు సాగాలన్నారు. ప్రజలే బాసులుగా పోలీసులు సేవలందించాలన్నారు. సమావేశంలో తెలంగాణ రీజియన్ ఐజీ స్టీపెన్ రవింద్ర , కమిషనరేట్‌పరిధిలోని అదనపు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు


కమిషనరేట్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూంను తిలకిస్తున్న డీజీపీ మహేందర్‌రెడ్డి

నయా జోష్..

- 2018 ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలికిన ప్రజలు
- తెల్లవారుజాము వరకు వేడుకలు
- 2017కు వీడ్కోలుగా విందు, మందు
- జోరుగా మద్యం, మాంసం విక్రయాలు


మాంసం దుకాణాల వద్ద జనాల రద్దీ


రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

సిద్దిపేట, డిసెంబరు 31 : 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ..2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జిల్లా ప్రజలు జోష్‌గా గడిపారు. ప్రజలు పలువురు విందు, మందులతో మజా చేశారు. బేకరీలు, హోటళ్లు, మాంసం దుకాణాలు, వైన్ షాపులు మొదలైనవన్నీ ఆదివారం ఉదయం నుంచే సందడిని సంతరించుకున్నాయి. రోజువారీ అమ్మకాల కంటే అధికంగా వ్యాపారం కొనసాగింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న సౌండ్‌బాక్స్‌లతో మిత్రబృందాలతో కలిసి ఆడిపాడారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు, 2018 సంవత్సరానికి స్వాగతం పలికే రోజుఆదివారం కావడంతో చాలా మందికి కలిసి వచ్చింది. వైన్‌షాపులు, బార్ షాప్‌లు ఉదయం తెరిచినప్పటి నుంచి మొదలుకొని అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలతో కళకళలాడాయి. సాధారణంగా ఒక రోజు లక్ష రూపాయల మద్యం అమ్మే దుకాణంలో రూ.10 లక్షల మద్యం అమ్మకాలు జరిగినట్లు అంచనా. గ్రామీణ ప్రాంతాల్లోని బెల్టు షాపుల వారు రెండు రోజుల ముందుగానే మద్యంకాటన్లను తరలించి ఆదివారం విక్రయించారు. ప్రభుత్వం ఇటీవల మద్యం ధరలు పెంచడంతో పనిలో పనిగా పాత స్టాక్‌ను కూడా కొత్త ధరలకు అమ్మారు. మాంసం విక్రేతలు ఆదివారం రెండు మూడు గొర్లు కోస్తే ఏడాది ముగింపు సందర్భంగా పది గొర్రెల దాకా కోసి విక్రయించారని సమాచారం. చికెన్ సెంటర్లు, చేపల దుకాణాలు కూడా రద్దీని సంతరించుకున్నాయి. కొత్త సంవత్సరం స్వాగతం తెలపడానికి ఇళ్ల ముందు వేసే రంగుల కోసం ప్రత్యేకంగా దుకాణాలు వెలిసాయి. బేకరీల్లో కేక్‌ల అమ్మకాలు జోరందుకున్నాయి. పేరున్న బేకరీల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలిగే రీతిలో వాహనాలు నిలిచిపోయాయి.అత్యధిక బేకరీల వారు కేక్‌తో పాటు ఉచితంగా కూల్‌డ్రింక్‌లను విక్రయించారు. హోటళ్లు, బిర్యానీ సెంటర్లు ప్రత్యేక ఆర్డర్లతో అమ్మకాలు కొనసాగించాయి.

అర్ధరాత్రి వేళ

ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ప్రధాన రోడ్లపై యువత కోలాహలం సృష్టించారు. అరుపులు, కేకలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పాటల సందడి ఏర్పరచుకొని నృత్యాలు చేశారు. 2017కు వీడ్కోలు పేరిట మద్యం తాగి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని పోలీసులు ముందుగానే హెచ్చరికలు చేశారు. ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని ప్రకటించారు. మందుబాబులపై ఈ ప్రకటనల ప్రభావం అంతంతమాత్రంగానే కనపడింది.



కాళేశ్వరం ప్రాజెక్టుతోనే మన బతుకు దెరువు

- నారాయణరావుపేటలో మండల స్థాయి సౌకర్యాలు కల్పిస్తా : మంత్రి హరీశ్‌రావు
- గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

సిద్దిపేట రూరల్, డిసెంబరు 31 : మన బతుకుదెరువు కాళేశ్వరం ప్రాజెక్టు అని మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం రాత్రి సిద్దిపేట మండలం నారాయణరావుపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రావడం, సీఎంగా కేసీఆర్ ఉండటం మన అదృష్ట మన్నారు. మీ దయతో నేను నీటిపారుదలశాఖ మంత్రిని అయ్యాను కాబట్టి ఇవాళ నీళ్లు రానున్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టు మన బతుకు తెరువు అని మంత్రి వివరించారు. మూడు ట్రిప్పులుగా రాత్రింబవళ్లు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రైతన్నల బాధలు తీరాలంటే కాళేశ్వరం నీళ్లు రావాల్సిందేనన్నారు. రంగనాయకసాగర్ జలాశయం ద్వారా 3 టీఎంసీల నీటి నిల్వతో ఈ నారాయణరావుపేట ప్రాంత చుట్టుపక్కల గ్రామాలకు సాగునీరు అందిస్తానని, నారాయణరావుపేట గ్రామంలో 3,894 ఎకరాలకు నీటిని అందిస్తానని చెప్పారు. నారాయణరావు పేటకు నాలుగు లేన్ల రోడ్డు నిర్మిస్తున్నామని, గ్రామం నుంచి జక్కాపూర్, మాటిండ్లకు, రాఘవాపూర్, చింతమడక గ్రామాల వరకూ రెండు లేన్ల రోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌కు అదనపు తరగతి గదులకు రూ.24లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆంధ్రాబ్యాంకు తిరిగి గ్రామానికి వాపస్ వచ్చిందని తెలిపారు. గ్రామంలోని అన్ని కులసంఘాలకు సంఘ భవనాలు నిర్మించడం అందరికీ శుభదాయకం అని చెప్పారు. గ్రామంలో బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నారాయణరావు పేటను మండలం చేయమని అడిగారు.. అందరిని ఒప్పించి చేద్దాం అనుకున్నా... మున్ముందు అందరిని ఒప్పించుకుని మండలం చేసేందుకు ప్రయత్నం చేస్తానని చెప్పారు. మండల స్థాయి సౌకర్యాలు గ్రామంలో కల్పిస్తామన్నారు. గ్రామంలో సీసీ రోడ్ల కోసం రూ.50 లక్షలు మంజూరు చేస్తానన్నారు. భగీరథతో నీటి సమస్య తీరిందన్నారు. నల్లలు విరగొట్టవద్దని చెప్పారు. గ్రామమంతా ఏల్ ఈ డీ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. గ్రామానికి ఫంక్షన్ హాల్ అందరూ కలిసి వాడుకుంటామంటే కట్టిస్తానన్నారు. ఊళ్లో పేదలందరికోసం రూ.50 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజమణి రంగగౌడ్, ఎంపీపీ ఎర్ర యాదయ్య, జడ్పీటీసీ గ్యార వజ్రవ్వ యాదగిరి, పీఏసీఎస్ నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ కిష్టయ్య, రాజు, ఎంపీపీ ఉపాధ్యక్షులు శ్రీ హరిగౌడ్, మాజీ ఉపాధ్యక్షుడు రవిందర్ రెడ్డి, సిద్దిపేట, జనగామ జిల్లాల స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ బూర విజయమల్లేశం, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బాల్ రంగం, ఓఎస్‌డీ బాల్ రాజు, ఆర్ డబ్ల్యూఎస్ డీఈ నాగభూషణం, సర్పంచులు ఫోరం అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఏఈ చారి నాయకులు రత్నాకర్ రెడ్డి, మసా యాదగిరి, శేఖర్, రమేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి

నారాయణరావుపేట గ్రామంలో రూ.1.80కోట్ల వ్యయంతో నిర్మించనున్న 30డబుల్ బెడ్‌రూం నిర్మాణాలకు మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన రెడ్డి సంఘ భవనాన్ని, రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదామును, రూ.9లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించారు.రూ.3లక్షల వ్యయంతో నిర్మించనున్న వికలాంగుల భవన నిర్మాణానికి, రూ.10 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇంకా అవసరమైన మరిన్ని నిధులు ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు సమకూర్చుతానని మంత్రి హామీ ఇచ్చారు. రూ.10లక్షల సీడీపీ ఎమ్మెల్యే నిధులతో పాటు మరికొన్ని అదనపు వ్యయంతో నిర్మించిన శాలి వాహన కుర్మ సంఘ భవనాన్ని, రూ.7.50లక్షలతో నిర్మించిన మరో అంగన్ వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించి మొక్కను నాటారు. అనంతరం రాఘవాపూర్ కేజీవీబీ పాఠశాలలో విద్యార్థులకు కిట్స్ ను పంపిణీ చేశారు. ఆ తర్వాత ఎన్సాన్‌పల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మంత్రి దుప్పట్లు పంపిణీ చేశారు

దేశమంతా చూసేలా

- 2వేల 'డబుల్' ఇళ్ల నిర్మాణ ఖ్యాతి సిద్దిపేటకే
- ఏప్రిల్‌లో పేదలకు అందజేస్తాం
- అద్భుతాల పట్టణంగా తీర్చిదిద్దుకున్నాం
- ప్రజల భాగస్వామ్యంతోనే సాకారం
- క్లాక్‌టవర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తన్నీరు మంత్రి హరీశ్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, డిసెంబరు 31: దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన పేదలకు 2వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తున్న ఘనత సిద్దిపేటకే దక్కుతుందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రానున్న మార్చి, ఏప్రిల్ నెలల్లో వీటిని అందజేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు.పట్టణంలోని కోర్టు చౌరస్తాలో నిర్మించిన క్లాక్‌టవర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. క్లాక్‌టవర్ రూపంలో సిద్దిపేటలో మరో కళాత్మకమైన నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. కోమటిచెరువును చూసేందుకు వచ్చిన పర్యాటకులకు ఇకపై క్లాక్‌టవర్ కూడా కనువిందు చేయనున్నదని తెలిపారు. కాగా దీనిని ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయంపై రెండు నెలలపాటు చర్చించాకే మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు ఇక్కడ నిర్మించినట్లు పేర్కొన్నారు. పదేళ్లలో రూ.పదికోట్లు కూడా రాలేదని, ఈ మూడళ్లలోనే రూ.వందల కోట్లను సిద్దిపేటకు తెచ్చుకుని అభివృద్ధి చేశామని వివరించారు. ఈగలు, దోమలు లేకుండా ఉండేందుకు రూ.279 కోట్లతో భూగర్భ డ్రైనేజీని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కోమటిచెరువు వద్ద బొటానికల్ గార్డెన్, శిల్పారామం, నైట్‌బజార్, ఈకో పార్కు, అడ్వెంచర్ పార్కు, బోటింగ్, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం, మల్టీప్లెక్స్ థియేటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆహ్లాదం కోసం ఉదయం పూట వెళ్లిన వారు రాత్రిదాకా ఉండేలా అన్ని రకాల వసతులను కల్పిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ నెల 9న సిద్దిపేటలో అధునాతనంగా నిర్మించిన రైతుబజార్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. కూరగాయలు తాజాగా ఉండడానికి మూడు ఫీట్ల ఎత్తులో షెల్టర్లు, కోల్డ్ స్టోరేజీలు నిర్మించామని తెలిపారు. ముక్కుపుటాలు అదిరేలా కంపు వాసనతో ఉన్న శ్మశానవాటికలను వైకుంఠధామాలుగా మార్చామని చెప్పారు. చాలా మంది వ్యాయామాల కోసం ఈ వైకుంఠధామాలకే వెళ్తున్నారని హరీశ్‌రావు గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారూక్ హుసేన్, చైర్మన్ రాజనర్సు, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, బర్ల మల్లిఖార్జున్, చిప్ప ప్రభాకర్, గ్యాదరి రవీందర్ తదితరులు ఉన్నారు.



కేక్ కట్‌చేస్తున్న మంత్రి హరీశ్

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- మంత్రి హరీశ్

సిద్దిపేట : జిల్లా ప్రజలకు మంత్రి హరీశ్‌రావు ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ఎన్నో ఆశయలతో, లక్ష్యాలను సాధించి, సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గతేడాది కాలంలో విద్యా, వైద్యం, వ్యవసాయం, విద్యుత్ రంగాల్లో అనేక పెనుమార్పులు తెచ్చామన్నారు. ఈ నూతన సంవత్సరం నుంచి రైతు కళ్లలో వెలుగునింపాలని వ్యవసాయానికి 24 గంటల కరెంట్‌ని ఇవ్వబోతున్నామన్నారు. నూతన సంవత్సరం వేడుకలు ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరారు.

ప్రతిభతోనే ఉన్నతస్థాయికి

- గ్రామీణ స్థాయిలో క్రికెట్ పోటీలు అభినందనీయం
- హెచ్‌సీఏ సేవలను వినియోగించుకోవాలి
- 15 రోజుల్లో మినీస్టేడియంలో ఫ్లడ్‌లైట్లు
- రంజీ మ్యాచ్ ఏర్పాటుకు ప్లాన్ చేయండి
- ఈ నెల 9న ఫైనల్ మ్యాచ్ చూస్తాను
- అవసరమైతే సిద్దిపేట తరపున ఆడతాను
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, డిసెంబరు31: ఏ రంగంలోనైనా ప్రతిభ చాటితేనే ఉన్నతస్థాయికి చేరతారని మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జి.వెంకటస్వామి స్మారక టీ–20లీగ్ మ్యాచ్‌లు ఆదివారం సిద్దిపేట స్టేడియంలో ప్రారంభమయ్యాయి. మంత్రి హరీశ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆ తర్వాత అరగంట పాటు బ్యాటింగ్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. హైదరాబాద్ లాంటి మహానగరాలకే పరిమితమైన క్రికెట్ లీగ్‌లను సిద్దిపేట లాంటి పట్టణాలకు విస్తరించడం అభినందనీయమన్నారు. దీని వల్ల ప్రతిభ కలిగిన గ్రామీణ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వస్తారని చెప్పారు. సిద్దిపేటకు ఎంపీగా పనిచేసిన కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ వెంకటస్వామి పేరిట ఈ పోటీలను హెచ్‌సీఏ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అన్ని విధాలుగా ఈ పోటీలకు తన వంతు సహకారం ఉంటుందని చెప్పారు. ఈ పోటీల్లో రాణించిన క్రీడాకారులకు హైదరాబాద్‌లో జరిగే లీగ్ మ్యాచ్‌ల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 9న ఫైనల్ మ్యాచ్‌ను తిలకించడానికి మళ్లీ వస్తానని హరీశ్‌రావు ప్రకటించారు. ఆ రోజు సిద్దిపేట జట్టు ఫైనల్‌కు చేరితే తాను కూడా సిద్దిపేట తరపున ఆడతానని అన్నారు. ఈ స్టేడియంలో రంజీ మ్యాచ్‌లను కూడా నిర్వహించేలా ప్లాన్ చేయాలని మంత్రి కోరారు. జాతీయ స్థాయి క్రీడాకారుల కోసం 60 గదులతో టూరిజం హోటల్‌ను కూడా ఇక్కడ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వినోద్, ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, ఉమ్మడి జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.



మ్యాచ్‌ను ప్రారంభించి బ్యాటింగ్ చేస్తున్న హరీశ్‌రావు

అంతర్జాతీయ స్థాయిలో స్విమ్మింగ్‌పూల్

సిద్దిపేట మినీస్టేడియం పక్కనే నిర్మించిన స్విమ్మింగ్‌పూల్‌ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రూ.5 కోట్ల నిధులతో అంతర్జాతీయ స్థాయిలో దీనిని సిద్ధం చేసినట్లు వివరించారు. ప్రపంచ స్థాయి స్విమ్మింగ్ పోటీలను కూడా ఇక్కడ నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సిద్దిపేట ప్రాంతం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్విమ్మర్లు వెలుగులోకి రావడానికి ఇదొక మంచి అవకాశమని అన్నారు.

'స్వచ్ఛ'తకు పురస్కారం

కౌడిపల్లి, డిసెంబరు 31: ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని కలెక్టర్ భారతి హోళికేరి ప్రత్యేక చొరవతో మెదక్ జిల్లాలో విస్తృతంగా చేపట్టారు. పథకం ప్రారంభమైన 6 నెలల్లోనే భుజరంపేట గ్రామంలో 100శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేసి 2017లో న్యూఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నుంచి స్వచ్ఛభారత్ పురస్కారాన్ని అందుకున్నారు.

అర్హులైన పేదలందరికీ 'డబుల్' ఇళ్లు కట్టిస్తాం

» రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి

తొగుట, డిసెంబరు 31: అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి ఇస్తామని దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం తొగుట మండలం కాన్గల్ గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం ఆయన స్థల పరిశీలన చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ మానస పుత్రిక ఈ పథకం అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రైతులకు 24గంటల విద్యుత్తు సరఫరా ఈ రోజు రాత్రి నుంచే చేస్తుండడం గొప్ప విషయమన్నారు. ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించి భూగర్భజలాలు అడుగంటకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉన్నదన్నారు. అనంతరం, ఇటీవల మృతి చెందిన ఎంపీడీవో కార్యాలయ అటెండర్ యాదయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని హామీ చేశారు. ఆయనవెంట టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎల్లం, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ఏల్పుల స్వామి, సర్పంచులు దోమల కవిత కొమురయ్య, రాజాగౌడ్, ఎంపీటీసీ సత్తయ్య, నాయకులు కలీమొద్దీన్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బుర్ర నర్సింలు, వెంకటేశం, గణేష్, రమేశ్, రాజిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి ఉన్నారు.


కాన్గల్‌లో స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

మల్లన్న ఆలయ అనువంశిక అర్చకుడి మృతి


కుమారయ్య (ఫైల్)

కొమురవెల్లి రూరల్, డిసెంబరు 31: ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ అనువంశిక అర్చకుడు పడిగన్నగారి కుమారయ్య(75) ఆదివారం మృతి చెందారు. నలభై సంవత్సరాల పాటు మల్లన్న సన్నిధిలో సేవలందించారు. ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడడంతో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కుమారయ్యకు నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. వీరశైవ లింగాయత్ సమాజం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఈశ్వరప్ప, అధ్యక్షుడు సంఘమేశ్వర్, ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, జిల్లా అధ్యక్షుడు శివప్ప, మండలాధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గొల్లపల్లి భాగ్యలక్ష్మికిష్టయ్య, ఆలయాధికారులు, అర్చకులు కుమారయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. నేడు కొమురవెల్లిలో అంత్యక్రియలు జరగనున్నాయి.

మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి

చేర్యాల, డిసెంబరు 31: కొమురవెల్లి మల్లికార్జునస్వామిని ఆదివారం మాజీ మంత్రి సునీతాలక్ష్మారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్లన్నకు అభిషేక, అర్చన పూజలు నిర్వహించారు.

భూంపల్లి ఎస్ఐ శ్రీనివాస్‌కి సీఐగా పదోన్నతి


శ్రీనివాస్

మిరుదొడ్డి, డిసెంబరు 31: మిరుదొడ్డి మండలం భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ శనివారం రాత్రి సీఐ పదోన్నతి పొందాడు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

చేర్యాల: ఎస్ఎఫ్ఐ 48వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం చేర్యాలలో సంఘం నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఎస్ఎఫ్ఐ జెండాను తుప్పతి శ్రీకాంత్ ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు గాండ్ల వికాస్, తొలిచుక్క నరేశ్, సయ్యద్ ఫరీద్, శ్రీకాంత్, అరుణ్, ప్రవీణ్, బాబు, రజిత పాల్గొన్నారు.

అత్తామామాల వేధింపులతో కోడలి ఆత్మహత్య

దుబ్బాక, డిసెంబరు 31: అత్తామామాల వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో ఆదివారం విషాదం నింపింది. గుంటి కళావతి, ఎల్లయ్య దంపతుల ఏకైక కుమారుడు గుంటి స్వామికి గంబీర్‌రావుపేట గ్రామానికి చెందిన గుంటి నారాయణ, మణెమ్మ దంపతుల కుమార్తె అవంతిక(22)తో రెండేళ్ల క్రితం వివాహం జరిపించారు. వారికి ఒక కుమారుడు కూడా ఉన్నాడు. అయితే, అత్తామామలు తనను వేధిస్తున్నారిని పేర్కొంటూ ఒక లేఖను రాసిన అవంతి ఆదివారం ఇంటిలోనే చీర కొంగుతో ఉరేసుకుని చనిపోయింది. కాగా, తన బావకు(భర్తకు) ఎలాంటి సంబంధంలేదని, అత్తామామాలే తనను వేధించారని అవంతి రాసిన లేఖలో రాసింది. ఆ లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అవంతి తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


అవంతి (ఫైల్)

మున్నూరుకాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేడిశెట్టి శ్రీధర్

చేర్యాల టౌన్, డిసెంబరు 31: మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018క్యాలెండర్‌ను ఆదివారం చేర్యాల ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అవుశర్ల ఆంజనేయులు, కార్యదర్శి బండ్ల వెంకటయ్య, కోశాధికారి ఆకుల మల్లేశం, సహాయ కార్యదర్శి అవుశర్ల రాజయ్య, నాయకులు అవుశర్ల మల్లేశం, వెలుగల దుర్గయ్య, అవుచర్ల కృష్ణ, అవుచర్ల చంద్రమౌళి, వెలుగల కుమార్, అవుశర్ల కిష్టయ్య, కొట్టె రాములు, వంగాల మల్లయ్య, కాత ఆంజనేయులు, వెలుగల మల్లేశం, పిల్లి శ్రీనివాస్, వెలుగల శ్రీనివాస్, పిల్లి నరేందర్, ఊట్లపల్లి శ్రీనివాస్, నాయకం నర్సయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు

» ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్

చేర్యాల, డిసెంబరు 31: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి టీఆర్ఎస్ సర్కార్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ అన్నారు. టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను ఆదివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంఈవో రాములుతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కోమాండ్ల రాంరెడ్డి, నాయకులు పిల్లి చంద్రం, కొండల్‌రెడ్డి, పాశికంటి వెంకటరమణ, సుధాకర్, దామోదర్, చంద్రారెడ్డి, సురేందర్‌రెడ్డి, వి.కుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీధర్ తదితరులు

అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు: ఎస్ఐ


గ్రామపెద్దలతో మాట్లాడుతున్న ఎస్ఐ విజయభాస్కర్

మిరుదొడ్డి, డిసెంబరు 31: గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలను నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని మిరుదొడ్డి ఎస్ఐ విజయభాస్కర్ హెచ్చరించారు. శనివారం రాత్రి కొండాపూర్‌లో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీ శివకుమార్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామాల్లో బెల్టుషాపులను నిర్వహించే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయడంతోపాటు జైలుకు కూడా పంపుతామన్నారు. గ్రామాల్లో జూదం, బెల్టుషాపులను నిర్వహించే వారి సమాచారం తమకు అందించాలని కోరారు. సమాచారమిచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బాపురెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆకునూరులో ఉప ఎన్నిక వేడి

చేర్యాల, డిసెంబరు 31: చేర్యాల మండలంలోని రెండో మేజర్ గ్రామ పంచాయతీ ఆకునూరులో ఉప ఎన్నిక వేడి రాజుకుంది. గత స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎంపీటీసీ–1(బీసీ–జనరల్)గా ఎన్నికైన శిగుల్ల బాలమల్లు అనారోగ్యంతో కొన్నినెలల క్రితం మరణించారు. దీంతో ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. డిసెంబరు 28నుంచి నామినేషన్ల స్వీకరణ చేపట్టిన క్రమంలో ఎన్నికల సందడి మొదలైంది. ఇప్పటివరకు రెండు నామినేషన్లు దాఖలుకాగా, ఆ రెండూ కాంగ్రెస్ తరపునే నమోదయ్యాయి. స్థానికంగా నెలకొన్న విభిన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో సెంటిమెంట్‌తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరిట టీఆర్ఎస్ గట్టెక్కాలని చూస్తున్నా జడ్పీటీసీ సుంకరి సరితమల్లేశం, సర్పంచ్ కరెడ్ల కౌసల్య మాధవరెడ్డి మధ్య నివురుగప్పిన నిప్పుల నెలకొన్న వర్గవిబేధాలు విజయంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని కార్యకర్తలు భావిస్తున్నారు. స్థానిక స్థితిగతులతో పాటు కాంగ్రెస్ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటు టీఆర్ఎస్ వైఫల్యాన్ని ప్రజలకు వివరించి విజయం సాధించాలన్న ఉత్సాహంతో కాంగ్రెస్ నాయకులు పావులు కదుపుతున్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో జాప్యం, గ్రామాభివృద్ధికి నోచుకోని పలు అంశాలను ప్రజలకు చేర్చి ఉనికి చాటాలని నాయకులు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇక పలు వర్గాలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలితో వ్యవహరిస్తున్న టీడీపీ మండల నాయకుడు బోయిని రాజు తన కుమారుడిని బరిలో దింపి, విజయసాధనకు వ్యూహం సిద్ధంచేసుకుంటున్నారు. అలాగే, తమ సామాజిక వర్గం ఓటర్లతో పాటు హమాలీ, కార్మికులతో సత్సంబంధాలు కలిగిన సీపీఐ కూడా విజయం దిశగా పావులు కదుపుతోంది. నామినేషన్ల దాఖలు, ఉపసంహరణకు గడువు ఉండడంతో అన్ని పార్టీల నాయకులు మీన, మేషాలు లెక్కిస్తున్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో విశేషాప్పాట్టు పూజలు

చేర్యాల, డిసెంబరు 31: ధనుర్మాసోత్సవంలోని పదహారో రోజును పురస్కరించుకుని ఆదివారం చేర్యాలలోని వేణుగోపాలస్వామి ఆలయంలో విశేషాప్పాట్టు వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో వికాస తరంగిణి సభ్యులు సరోజిని, అండాలు, అరుంజ్యోతి, హరిణి, పద్మ పాల్గొన్నారు.


పారాయణం చేస్తున్న మహిళలు

హలో ఆంధ్రజ్యోతి
ప్రకటనలు ఇచ్చేందుకు సంప్రదించండి
9985410904, 738671292
చందాదారుడిగా చేరేందుకు,
పత్రిక పంపిణీలో ఇబ్బందులపై
9948464409, 9985425475

మీ ప్రాంత సమస్యలను,
మీరు చూసిన విశేషాలను
మా విలేకరులకు
చెప్పేందుకు కాల్ చేయండి.
లేదా సమాచారాన్ని ఈ
నంబర్లకు వాట్సప్ చేయండి

సిద్దిపేట 9848005676
సిద్దిపేట టౌన్ 9553167760
సిద్దిపేట అర్బన్ 9908313416
సిద్దిపేట మున్సిపల్ 9848547061
సిద్దిపేట రూరల్ 9440779440
సిద్దిపేట కల్చరల్ 9866864742
సిద్దిపేట క్రైం 9885755134

మేమూ తెలంగాణ బిడ్డలమే..ఉపాధి కల్పించండి

▸▸ మంత్రి హరీశ్‌రావును కోరిన తెలంగాణ ట్రాన్స్‌జెండర్ జిల్లా సమితి

సిద్దిపేట రూరల్, డిసెంబరు 31: "హిజ్రాలుగా ఉన్న మాకు స్వయం ఉపాధి కల్పించండి. మేమూ తెలంగాణ బిడ్డలమే, మమ్మల్ని ఆదరించి ఆశ్రమం ఇవ్వండ"ని తెలంగాణ హిజ్రా ట్రాన్స్‌జెండర్ జిల్లా సమితి అధ్యక్షురాలు అంకిత మంత్రి హరీశ్‌రావును కోరారు. ఆదివారం మండల పరిధిలోని నారాయణరావుపేటలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన మంత్రి హరీశ్‌రావుకు హిజ్రాలు వీరతిలకం దిద్ది మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సిద్దిపేట ప్రాంతంలో జీవిస్తున్న మాకు కూడు, గూడు, గుడ్డ, కరువైందని ఆవేదన వ్యక్తంచేశారు. తాము హిజ్రాలుగా పుట్టడమే తప్పు అనుకొని సంవత్సరాలుగా ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లామన్నారు. కానీ, ఆ ప్రాంతంలోని హిజ్రాలు మీ ప్రాంతాలకు వెళ్లాలని తరిమేశారని తెలిపారు. అందుకే సిద్దిపేటలో హిజ్రాల సంఖ్య పెరిగిందని వెల్లడించారు. సిద్దిపేటలో నివాసముండేందుకు తమకు ఇళ్లను అద్దెకివ్వడం లేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో బోనాలు తీసి ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించామని గుర్తచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. తమకూ ఆధార్, రేషన్ కార్డులు జారీ చేసి డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. సిద్దిపేట ప్రాంతంలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషిచేస్తున్న మంత్రి హరీశ్‌రావు తమ సమస్యలను కూడా పరిష్కరిస్తారన్న ధృఢ సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టి, ఉపాధ్యక్షురాలు సునీత, అనిత, మేఘన, కల్పన, ఐసు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హిజ్రాలు

సామాజిక న్యాయం కోసం ఉద్యమం

▸▸ సామజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు బి.ప్రసాద్

సిద్దిపేట మునిసిపాలిటీ, డిసెంబరు 31: తెలంగాణలో సామాజిక న్యాయం సాధించుటకు సామాజిక శక్తులు, ప్రజా సంఘాలు ఒకే తాటిపైకి వచ్చి ఐక్య ఉద్యమాలు చేయాలని తెలంగాణ సామజిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు బి.ప్రసాద్ అన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన టీ మాస్ ఫోరం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులకు 3ఎకరాల భూమి, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ అంశాలన్ని ఊక దంపుడు ఉపన్యాసాలుగానే మిగిలాయని విమర్శించారు. సమావేశంలో డీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు కుంభాల మహేశ్, మహేందర్, రమ, సుంచు విజేందరు, ఆముదాల మల్లారెడ్డి, యదవరెడ్డి, కాముని గోపాలస్వామి, ఎస్. ఎల్లయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు

▸▸ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట టౌన్, డిసెంబరు 31: ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట క్లాక్ టవర్ వద్ద టీపీటీఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన జిల్లా కమిటీని అభినందించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పొన్నమల రాములు, ప్రతినిధులు వెంకటరమణ, నాగేందర్, ఫక్రుద్దీన్, అలీఖాన్, మల్లేషం, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

సిద్దిపేట మునిసిపాలిటీ, డిసెంబరు 31: గంగపుత్ర సంఘం జిల్లా శాఖ తరపున ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో 2018సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బిజ్జ లక్ష్మణ్ మాట్లాడారు. శనివారం గజ్వేల్‌లో నిర్వహించిన గంగపుత్ర కేక సభను విజయవంతం చేసిన గంగపుత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పెంగం శ్రీనివాస్, పుల్లూరి రవి, కిరణ్, కాముని కనకయ్య పాల్గొన్నారు.

కుల రాజకీయలతో మోసగిస్తున్న ప్రభుత్వం

▸▸ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యాదగిరి

నంగునూరు, డిసెంబరు 31: కులాల పేరిట అయోమయానికి గురిచేస్తూ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు దేవులపల్లి యాదగిరి విమర్శించారు. ఆదివారం నంగునూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ లబ్ధికోసం కులాల మధ్యన చిచ్చుపెట్టి ఆత్మీయంగా ఉంటున్న ప్రజలను విభజించి పాలించాలని ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదన్నారు. సమావేశంలో నాయకులు గుంటిపల్లి శ్రీనువాస్, చెలికాని యాదగిరి, మద్దెబోయిన నరేందర్, మెత్కు భాస్కర్ రెడ్డి, జంగిటి శ్రీనివాస్, భూమయ్య పరశురాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చిన్నకోడూరు, డిసెంబరు 31: కొండపాక మండల కేంద్రంలో దళితులపై జరిగిన దాడిలో నిందితులను అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ నాయకుడు జంగిటి శ్రీనివాస్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికార పార్టీ నాయకుడు తన అనుచరులతో దాడులు చేయిస్తూ గుండాయిజాన్ని పోషిస్తున్నాడని ఆరోపించారు. అలాంటి వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మిట్టపల్లి కనకరాజు, కొలనుబాబు, శ్రావణ్, ప్రణయ్, మల్లేశం ఉన్నారు.


సుమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

క్రికెట్‌లో తొలిరోజు విజేత నిజామాబాద్



సిద్దిపేట మునిసిపాలిటీ, డిసెంబరు 31: జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న జి.వెంకటస్వామి మెమోరియల్ క్రికెట్ లీగ్ పోటీల్లో తొలిరోజు(ఆదివారం) నిజామాబాద్ జట్టు, సిద్దిపేట జట్టుపై విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిజామాబాద్ జట్టు క్రీడాకారుడు వాజిద్(38) ఎంపికయ్యాడు.

విజేత నిజామాబాద్ జట్టుతో మంత్రి హరీశ్‌రావు

'గో సేవతో పుణ్యఫలం'


సిద్దిపేట మునిసిపాలిటీ, డిసెంబరు 31: గో సేవతో ఎంతో పుణ్యఫలం లభిస్తుందని వాసవీ క్లబ్ అధ్యక్షుడు యాద శ్రీనివాస్ అన్నారు ఆదివారం సిద్దిపేటలోని గోశాలలో వాసవి, వనితా క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆవులకు కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు అందించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు గంప కృష్ణమూర్తి, నేతి వేణుకుమార్, క్యాస బాలయ్య, విజయ్‌కుమార్, యాద వాసవి పాల్గొన్నారు.

'పదోన్నతులతో బాధ్యత పెరుగుతుంది'

సిద్దిపేట క్రైం, డిసెంబరు 31: పదోన్నతులతో బాధ్యతలు పెగుతాయని, జీవన శైలి మారుతుందని సిద్దిపేట పోలీస్ కమిషనరు శివకుమార్ అన్నారు. సిద్దిపేట టూటౌన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డికి సీఐగా ప్రమోషన్ వచ్చింది. ఈ సందర్భంగా ఆదివారం కమిషనరు కార్యాలయంలో అభినందించి మాట్లాడారు.

క్లాక్ టవర్ చిత్రం ఆవిష్కరణ

సిద్దిపేట, డిసెంబరు 31: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో సిద్దిపేట క్లాక్ టవర్ క్యాన్వాస్ చిత్రాన్ని చిత్రకారుడు రుస్తుం ఆదివారం ఆవిష్కరించారు.



రుస్తుం వేసిన చిత్రం

గౌడ సంఘం ఎన్నిక

చిన్నకోడూరు, డిసెంబరు 31: చిన్నకోడూరు పట్టణ గౌడ గీల కార్మిక పారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా మిట్టపల్లి నర్సాగౌడ్, ఉపాధ్యక్షుడిగా బత్తిని పోచయ్యగౌడ్, కార్యదర్శిగా తాళ్లపల్లి రాజలింగంగౌడ్, కార్యవర్గ సభ్యులుగా యాదండ్ల గణేశ్‌గౌడ్, తాళ్లపల్లి, దొమ్మాట రాజేందర్ గౌడ్, గొట్టిపర్తి భానుగౌడ్, గొట్టిపర్తి సుదర్శన్‌గౌడ్ ఎంపికయ్యారు.

బీజేపీ అర్బన్ అధ్యక్షుడిగా లింగారెడ్డి ఎన్నిక

సిద్దిపేట మునిసిపాలిటీ, డిసెంబరు 31: సిద్దిపేట అర్బన్ బీజేపీ మండలాధ్యక్షుడిగా వంగ లింగారెడ్డి నియమితులయ్యారు. ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన నియామకపత్రం అందుకున్నారు.

విద్యార్థులకు నవోదయ నమూనా పరీక్ష

సిద్దిపేట, డిసెంబరు 31: సిద్దిపేటలోని క్రాంతి కోచింగ్ సెంటర్‌లో నవోదయ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు ఆదివారం నవోదయ నమూనా పరీక్ష నిర్వహించారు. పరీక్ష పత్రాలను పాల సాయిరాం, చిప్ప ప్రభాకర్ విడుదల చేశారు. కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి.భగవాన్‌రెడ్డి, నిర్వాహకులు పాల్గొన్నారు.


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

హుస్నాబాద్
◆ హుస్నాబాద్ ◆ హుస్నాబాద్ రూరల్ ◆ హుస్నాబాద్ టౌన్
◆ అక్కన్నపేట ◆ కోహెడ ◆ బెజ్జంకి ◆ మద్దూరు

గ్రామగ్రామాన నూతన సంవత్సర సందడి





హుస్నాబాద్‌లో రంగుల విక్రయాలు, కేకులు కొనేందుకు వచ్చిన చిన్నారులు, కేకులు తీసుకెళుతున్న ప్రజలు

» రంగులు, కేక్‌లకు భలే గిరాకీ
» వేడుకలు శృతి మించకుండా ఆంక్షలు

హుస్నాబాద్, డిసెంబరు 31: నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అర్ధరాత్రి నుంచే ప్రారంభమ య్యాయి. రాత్రి 12 గంటలు దాటిన వెంటనే కేక్ కట్ చేసి సంబ రాలు జరుపుకున్నారు. యువకులు వీధుల్లోకి వచ్చి కేరింతలు కొడుతూ 2017కి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2018కి ఘనంగా స్వాగతం పలికారు. స్నేహితులు, బంధువులు, తెలిసిన వారికి ఫోన్‌ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హుస్నాబాద్ పట్టణం, మండలంలో ఆదివారం మధ్యాహ్నం నుంచే కొత్త సంవత్సర సందడి నెలకొంది. బేకరీలు, రంగుల దుకాణాలు, మద్యం షాపులు, మాంసం దుకాణాలు కిటకిటలా డాయి. యువతులు ఇళ్ల ముందు ముగ్గులు వేసేందుకు రంగులు కొనుగోలు చేశారు. రంగు రంగుల ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. చిన్నారులు సైతం కేక్‌లు కొనుగోలు చేసేందుకు ఉత్సాహం చూపారు. వ్యాపారులు కూడా ఆకట్టుకునే కేక్‌లను అందుబాటులో ఉంచారు. అయితే డిసెంబరు 31 వేడుకలు శృతి మించకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిని, రోడ్లపై అల్లరి చేసే వాళ్ళపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు..



పరివేదలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

పరివేద గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

కోహెడ, డిసెంబరు 31: మండలంలోని పరివేద గ్రామంలో సుమారు లక్ష రూపాయలు వెచ్చించి స్థానికులు ఆరు సీసీ కెమెరాలను ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను అమర్చారు. వీటిని కోహెడ పోలీస్ స్టేషన్‌కు అను సంధానం చేశారు. శాంతి భద్రతల కోసం ప్రజలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయ మని ఎస్‌హెచ్ చందా తిరుపతి అన్నారు.



కోహెడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల స్క్రీన్

రోడ్లపై ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి

హుస్నాబాద్ టౌన్: నగరపంచాయ తీలోని పలు కాలనీల్లో రోడ్లపై ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని సింగిల్ విండో డైరెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన మాట్లా డుతూ రోడ్లపై స్తంభాలు ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతు న్నారని, తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయ తెలిపారు. వెంటనే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

» తాటి చెట్ల పన్ను రద్దుపై హర్షం

హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 31: గౌడ కులస్థులు ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి చెల్లించే తాటి, ఈత చెట్ల పన్నును రద్దు చేయడంపై సీఎం కేసీఆర్, మంత్రులు, పద్మారావుగౌడ్, హరీశ్‌రావు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్ చిత్ర పటాలకు ఆదివారం క్షీరాభిషేకం చేశారు. హుస్నాబాద్‌లోని అక్కన్నపేట చౌరస్థాలో గీత కార్మికులు వేడుకలు నిర్వహించారు. అనంతరం పలు వురు మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే పన్నును రద్దు చేయడం జరిగిందని అన్నారు. అలాగే ప్రమాదవశాత్తు మర ణించిన గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియాను రూ. 2 లక్షల నుంచి రూ. 5లక్షలకు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, వైస్ చైర్మన్ బొలిశెట్టి సుధాకర్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, గౌడ సంఘం నాయకులు పూదరి లక్ష్మీనారాయణ గౌడ్, బత్తిని లక్ష్మయ్య గౌడ్, పూదరి చంద్రమౌళి, పూదరి వర ప్రసాద్ గౌడ్, పూదరి శ్రీనివాస్, బొమ్మగాని వెంకటేష్ తదిత రులు పాల్గొన్నారు.



సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గౌడ సంఘం నాయకులు

రేగులపల్లిలో స్వచ్ఛభారత్



వీధిని శుభ్రం చేస్తున్న నాయకులు

బెజ్జంకి, డిసెంబరు 31: మండలంలోని రేగులపల్లిలో ఆదివారం నెహ్రూ యువ కేంద్రం, బజరంగ్ యూత్ అసో సియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామ పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే యువకుల పాత్ర ఎంతో అవసరమన్నారు. యువత అన్నిం టిలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌వైకే మండల వలంటీర్ టీ రమేష్ యాదవ్, బజరంగ్ దళ్ యూత్ మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, సభ్యులు మహిపాల్, నవీన్, హరి, పర్శరాం, మోహన్, రంజిత్, రాజు, సంపత్ నాగరాజు పాల్గొన్నారు.

సాయికిరణ్ ట్రస్టు సేవలు అభినందనీయం

» మాజీ ఎమ్మెల్సీ రాజలింగంగౌడ్



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాజలింగంగౌడ్

మద్దూరు, డిసెంబరు 31: నాచగోని సాయికిరణ్‌గౌడ్ జ్ఞాప కార్థం అతని తల్లిదండ్రులు పద్మ లక్ష్మణ్‌గౌడ్ ట్రస్టు ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయడం అభినంద నీయమని మాజీ ఎమ్మెల్సీ నాగ పురి రాజలింగం కొనియాడారు. ఆదివారం మండలంలోని దూళ్మిట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సాయికిరణ్ గౌడ్ జ్ఞాపకార్థం ముద్రించిన 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా రాజలింగం మాట్లాడుతూ కుమారుడిపై తల్లిదండ్రులకు ఉన్న ఆప్యాయత, ప్రేమ మరువలేనిదన్నారు. సాయికిరణ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ట్రస్టు సేవల్ని విస్తృతం చేయాలన్నారు. అంతకు ముందు సాయికిరణ్‌గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ, నాయకులు నారోజు విజయ్‌కుమార్, ఆంజనేయులు, వెంకట్, సుద్దాల నర్సింహులు, రాజిరెడ్డి, సుధాకర్, హరి ప్రసాద్, సాయిలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

బెజ్జంకి, డిసెంబరు 31: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఏబీ వీపీ నాయకులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఏబీ వీపీ పోరాటం చేస్తుందన్నారు. కొత్త సంవత్సరం అందరికీ శుభాలు జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజే వైఎం జిల్లా కార్యదర్శి దొనె అశోక్, నియోజకవర్గ ఇన్‌చార్జి క్రాంతికిరణ్, నాయకులు రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

అక్కన్నపేట, డిసెంబరు 31: మండలంలోని కట్కూ ర్‌లో ఏకేవీఆర్ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ఆదివారంతో ముగిసింది. ముగింపు సమావేశానికి పంచాయతీ కార్యదర్శి మోహన్ హాజరై మాట్లాడారు. ఏడు రోజులుగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్థానికులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీకాంత్, సంగీత, ఒదెలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మోహన్‌నాయక్

దళితులపై దాడి అమానుషం

- డీసీసీబీ చైర్మన్ అనుచరులను అరెస్ట్ చేయాలి
- కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రాజు
- దేవేందర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

గజ్వేల్, డిసెంబరు 31: దళితులపై అకారణంగా దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి చంద రాజు డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అనుచరులు అకారణంగా దళితులపై దాడి చేయడాన్ని ఖండిస్తూ గజ్వేల్ పట్టణంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దాడి జరిగి నాలుగు రోజులు కావస్తున్నా నిందితులను అరెస్ట్ చేయలేదన్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు రాజు, రవి, మహేందర్, శివ, అరవింద్, గిరి, నవీన్ పాల్గొన్నారు.




డీసీసీబీ చైర్మన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు, దౌల్తాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నేతలు

మాదిగలపై దాడులు చేస్తే సహించం

మాదిగలపై దాడులు చేస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు మైస రాములు అన్నారు. ఆదివారం గజ్వేల్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జెండాలు వేరైనా, మనుధర్మ శాస్త్రం ప్రకారమే పాలన సాగుతోందన్నారు. భారత రాజ్యాంగాన్ని తోసిపుచ్చి, దళిత, బడుగు, బలహీన వర్గాలపై కులాలు, మతాల పేరుతో దాడులకు దిగుతూ చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గంలోని కొండపాక మాజీ సర్పంచ్ బర్రె శ్రీనివాస్‌పై డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అనుచరులు మూకుమ్మడిగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. చైర్మన్‌తో పాటు ఆయన అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామన్నారు. ఆయన వెంట ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు చేబర్తి యాదగిరి, నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ప్రభాకర్, కుమార్, రాజు తదితరులు ఉన్నారు.

డీసీసీబీ చైర్మన్‌ను కఠినంగా శిక్షించాలి

దళితులపై దాడికి కారణమైన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని డీబీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కొండపాక మాజీ సర్పంచ్ శ్రీను, వెలికట్ట గ్రామానికి చెందిన సంపత్‌ను కులం పేరుతో దూషించి, భౌతిక దాడులకు దిగిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల భూపాల్, రాజేందర్, ప్రభాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

దేవేందర్‌రెడ్డిని అరెస్టు చేయాలి

కొండపాక, డిసెంబరు 31: దళిత మాజీ సర్పంచ్‌పై దాడులకు పాల్పడుతున్న డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం జరిగిన సంఘటనపై పలు సంఘాల నాయకులు ఆదివారం గ్రామంలో వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జంగిటి శ్రీనివాస్, కమ్మంపల్లి యాదగిరి, ఆర్ బాబు తదితరులు మాట్లాడారు. సంపత్, శ్రీనివాస్‌పై డీసీసీబీ చైర్మన్ దేవేందరరెడ్డి దాడులు చేయించారని, ఆయనపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

రాయపోల్: దళిత యువకులపై దాడికి పాల్పడ్డ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సింహాచలం డిమాండ్ చేశారు. ఆదివారం దౌల్తాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పోచయ్య, సాగర్, నరేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్ల పన్ను రద్దుపై హర్షం

కొండపాక, డిసెంబరు 31: కల్లు గీత కార్మికుల జీవనాధారమైన తాటి చెట్లకు ప్రభుత్వం పన్ను రద్దు చేయడంపై గౌడ సంఘం మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని దుద్దేడ శివారులో ఎల్లమ్మ ఆలయ ఆవరణలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాసగౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటిచెట్లకు పన్ను రద్దు చేయడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు పద్మారావు, హరిశ్‌రావుకు ప్రత్యేయక కృతజ్ఞతలు తెలిపారు.

మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

గజ్వేల్, డిసెంబరు 31: రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపులను గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంక్షేమ సంఘం గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు చంద నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి గజ్వేల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో మున్నూరు కాపు సంక్షేమ సంఘం 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర మహాసభ ట్రస్ట్ మెంబర్ వెంకటరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు మల్లయ్య, విష్ణు, ప్రకాశ్, నరేశ్‌బాబు, గంగిశెట్టి నర్సింలు, యాదగిరి, నందం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన వీడ్కోలు

గజ్వేల్, డిసెంబరు 31: మండలంలోని జాలిగామ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు ఏవెల్లి మధుసూదన్‌రావు ఉద్యోగ విరమణ చేయడంతో ఆదివారం ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రం, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భాగ్యరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు వేమారెడ్డి, అశోక్, సర్పంచ్ సునీత ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చేయూతనందిస్తాం

జగదేవ్‌పూర్, డిసెంబరు 31: వృద్ధులకు చేయూతనందిస్తామని ఎస్‌సీవీ రోస్ సంస్థ డైరెక్టర్ క్యాథలిన్ అన్నారు. మండలంలోని అలిరాజ్‌పేట ఎస్‌సీవీ రోస్ సంస్థ కార్యాలయంలో ఆదివారం 25మంది వృద్ధులకు దుస్తులు, దుప్పట్లు, నిత్యావసర సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాతలు సాయిమానస ఎంటర్ ప్రైజెస్ యజమాని రవీందర్‌రెడ్డి, సెంట్ విన్సెంట్ ప్రిన్సిపాల్ జెస్సీ, ఎస్‌సీవీ రోస్ సంస్థ ప్రతినిధులు మెర్సీ, ఆంటోనీ, అనెట్, శ్వేత, దీప తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీడీపీ కార్యకర్త మృతి

మర్కుక్, డిసెంబరు 31: మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వడ్ల కృష్ణమూర్తి(40) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమయ్య, మండల కార్యదర్శి తిరుపతి పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. అలాగే జగదేవ్‌పూర్ జడ్పీటీసీ రాంచంద్రంయాదవ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కబ్జాకు గురైన చెరువులు, కుంటలను కాపాడాలి

గజ్వేల్, డిసెంబరు 31: జిల్లాలో కబ్జాకు గురైన చెరువులు, కుంటలను రక్షించాలని తెలంగాణ దళిత బహుజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు దేవీ రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలను కొందరు యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారని, రెవెన్యూ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మిషన్ కాకతీయతో చెరువులు, కుంటలు నిండి రైతులకు మేలు జరిగిందని, కానీ అక్రమార్కుల చెరలోకి చేరిన శిఖం భూములకు ఇంకా మోక్షం లభించలేదన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి చెరువులు, కుంటలను సర్వే చేసి వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలన్నారు. కబ్జా భూములను దళితులకు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అశోక్‌కుమార్, హరిబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి

- విదేశాలకు ఆదర్శం భారత రాజ్యాంగం
- ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

రాయపోల్, డిసెంబరు 31: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం విదేశాలకు సైతం ఆదర్శంగా నిలుస్తోందని, మన రాజ్యాంగాన్ని అనుసరించేందుకు పలు దేశాలు ప్రయత్నిస్తున్నాయని దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన దౌల్తాబాద్ మండలం కోనాయిపల్లిలో జై భీమ్ యువజన సంఘాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆ ఫలాలు పేద వర్గాలకు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం రాజ్యాంగం స్ఫూర్తికి అనుగుణంగా పేదరిక నిర్మూలన, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని మారుస్తామంటూ ఇటీవల ఓ కేంద్రమంత్రి మాట్లాడారని ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ చంద్రమౌళి, నాయకులు అంజిరెడ్డి, భూపాల్‌రెడ్డి, స్వామి, చిత్తారి గౌడ్, యువజన సంఘం అధ్యక్షుడు అశోక్, సభ్యులు మహేశ్, శ్రీనివాస్, సురేందర్, శ్రీరాం పాల్గొన్నారు.

ఆశాజ్యోతి చిన్నారులు ధైర్యంగా ఉండాలి

- జీపీఎన్పీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్



ఆశాజ్యోతి చిన్నారులతో గాడిపల్లి భాస్కర్

గజ్వేల్ టౌన్, డిసెంబర్ 31: ఆశాజ్యోతి చిన్నారులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని, తాము అండగా ఉంటామని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగర పంచాయతీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో గల ఆశాజ్యోతిలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులతో ఆదివారం ఆయన సరదాగా గడిపారు. చిన్నారుల కోరిక మేరకు సినిమాకు తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులు ధైర్యంగా ఉండాలని, దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నారులకు ఏ అవసరం ఉన్నా తమ దృష్టికి తేవాలని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఆల్విన్ చైర్మన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆశాజ్యోతి కోఆర్డినేటర్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

గజ్వేల్ టౌన్, డిసెంబరు 31: ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం గజ్వేల్‌లోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రవి, నాయకులు రాజు, మహేశ్, శివ, యాదగిరి, వరప్రసాద్, సాయి, చరణ్, సంజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం వద్దంటూ తీర్మానం

రాయపోల్: దౌల్తాబాద్ మండలం మాచిన్‌పల్లి యువకులు, మహిళలు బెల్టు షాపులు వద్దంటూ ఆదివారం తీర్మానం చేశారు. గ్రామంలో సమావేశమై మద్యం విక్రయిస్తే రూ. 20వేల జరిమానా విధించాలని నిర్ణయం తీసుకున్నారు. విక్రయించే వారి వివరాలు తెలిపితే బహుమతి ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ, గ్రామస్థులు నాగరాజు, బాల్‌నర్సు పాల్గొన్నారు.

2017 తిరిగిరాని జ్ఞాపకాలమ్

ఎన్నో చేదు, తీపి జ్ఞాపకాలను మిగిల్చి.. మరెన్నో కొత్త ఒరవడులకు బాటలు వేసి, పలు చరిత్రాత్మక ఘట్టాలకు వేదికైన 2017 కాలగర్భంలో కలిసిపోయింది. గడిచిన ఏడాదిలో ఉమ్మడి మెదక్ జిల్లాలో సాంఘిక, సామాజిక, రాజకీయ మార్పులు చోటు చేసుకున్నాయి. ఎన్నో ఘటనలకు నిలయమైన 2017లోని ముఖ్య ఘట్టాలు జిల్లాల వారీగా మీకోసం..

సిద్దిపేట జిల్లా

మార్చి

3: దుబ్బాక ఎస్ఐ చిట్టిబాబు పోలీస్‌స్టేషన్ క్వార్టర్స్‌లో భార్య రేఖను రివాల్వర్‌తో కాల్చి చంపి, తర్వాత తానూ కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మొదట ఉన్నతాధికారుల వేధింపులే ఇందుకు కారణమన్న ఆరోపణలు వచ్చాయి. కానీ తర్వాత కుటుంబ కలహాలే కారణమని కుమారుడు ప్రేమ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సమస్య సద్దుమనిగింది.



ఏప్రిల్

6: దుబ్బాక బీసీ కాలనీలో మంత్రాల నెపంతో భార్యభర్తలు కడవెర్గు సుదర్శన్, బాలమణిపై దాడి చేశారు. అనంతరం కిరోసిన్ పోసి నిప్పంటించి, సజీవ దహనం చేశారు. అసలు విషయం భూవివాదమని విచారణలో తేలింది. ప్లాట్ స్థలం విషయంలో అన్నదమ్ముల గొడవలు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇందుకు కారణం.

జూన్

14: ఉదయం 11 గంటలకు కుకునూరుపల్లి ఎఐ ప్రభాకర్‌రెడ్డి పోలీస్ క్వార్టర్స్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. మామూళ్ల కోసం ఉన్నతాధికారుల వేధింపులే ఇందుకు కారణమన్న ఆరోపణలు మొదట వెల్లువెత్తాయి. ఈ విషయం తెలియగానే వివిధ పక్షాల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట రాజీవ్ రహదారిపై పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. తదనంతర పరిణామాలు రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఎస్ఐ మిత్రులు వివాహేతర సంబంధంతో ఏర్పడిన గొడవల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. వివాదానికి కారణమైన శిరీషపై ఎస్ఐ అత్యాచారయత్నం చేశాడని, అది బయటపడుతుందన్న భయంతో ఆత్మహత్య చేసుకున్నాడని ఉన్నతాధికారుల విచారణలో వెల్లడైంది.

20: కొండపాకలో గొర్రెల పంపిణీ పథకానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం సరఫరా చేసిన గొర్రెలను పెంచితే మూడేళ్లలో మంద మూడింతలవుతుందని సీఎం చెప్పారు.





అక్టోబరు

17: మల్లన్నసాగర్ ముంపు గ్రామం వేములఘాట్‌లో భూనిర్వాసితుల రిలే నిరాహారదీక్షలు 500 రోజులకు చేరాయి. 2013 చట్టం ప్రకారమే భూసేకరణ చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తూ హైకోర్టులో కేసులు వేశారు. 500వ రోజు దీక్షలో టీజేఏసీ చైర్మన్ కోదండరామ్ మాట్లాడారు.

11: దుద్దెడ శివారులో సిద్దిపేట కలెక్టర్, సీపీ కార్యాలయాలు, మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ భూమిపూజ చేశారు. అనంతరం సిద్దిపేటలో భారీ బహిరంగ సభ జరిగింది. 2016లో ఇదే తేదిఇన వచ్చి సిద్దిపేట జిల్లాను ప్రారంభించారు. సరిగ్గా ఏడాది తర్వాత మళ్లీ వచ్చారు. తాను శంకుస్థాపన చేసిన భవనాలను 2018 అక్టోబర్‌లో మళ్లీ వచ్చి ప్రారంభిస్తానని చెప్పారు.



నవంబరు





24: దుద్దెడ శివార్లలో శిక్షణ విమానం గాలిలో పేలి కూలింది. పైలట్ ప్యారాచూట్ సహాయంతో కిందికి దిగి ప్రాణాలతో బయటపడింది. అటవీ ప్రాంతంలో కూలడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా హకీంపేట ఎయిర్ ఫోర్స్ అకాడమీ నుంచి బయల్దేరిన ఈ శిక్షణ విమానాన్ని మహిళా పైలెట్ రశీ రహేనా ఇటువైపు తీసుకొచ్చింది. సిగ్నల్స్ సమస్యతో విమానం కుప్పకూలి దగ్ధమైంది.

డిసెంబరు

3: జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్‌కు చెందిన పీజీ విద్యార్థి మురళి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం లేదని మనస్తాపానికి గురై బలవన్మరణం పొందాడు. ఈ ఘటనతో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం తరపున మంత్రి హరీశ్‌రావు మురళి కుటుంబానికి రూ. పది లక్షలు అందజేశారు.

19: అక్కన్నపేట మండలం పోతారం (జే) గ్రామ పంచాయితీ పరిధిలోని తురకవాని కుంటలో రైతు, టీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు గుండం భగవాన్‌రెడ్డి, కుమారుడు ప్రేమ్‌చందర్‌రెడ్డి, కుమార్తె రోజా మృతిచెందారు. తెల్లవారుజామున భార్యతో సహ ఇద్దరు పిల్లలకు పురుగుల మందు తాగించిన భగవాన్‌రెడ్డి ఇంట్లో ఉరేసుకుని మృతి చెందాడు. భార్య రాజవ్వ చికిత్స పొందుతున్నది. భగవాన్‌రెడ్డి రాసిన సూసైడ్ నోట్‌లో అప్పుల బాధతో ఈ చర్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు.

22: యాదాద్రి జిల్లా రాజపేట ఫౌల్ట్రీఫాంలో పనిచేస్తున్న జగదేవ్‌పూర్ మండలం మునిగడపకు చెందిన బాలరాజ్ కుంటుంబంలోని ఏడుగురు ఆహారంలో విషం కలుపుకుని మృతిచెందారు. ఈ ఘటనలో బాలరాజుతో పాటు భార్య తిరుమల, కుమార్తె శ్రావణి, కుమారులు చింటు, బన్ని, అత్త భారతమ్మ, మామ బాలనర్సింహలు మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందులే ఈ బలవన్మరణానికి కారణం.



మృతిచెందిన ప్రేమ్‌చందర్‌రెడ్డి, రోజా(ఫైల్)

మెదక్ జిల్లా



జనవరి



1: నార్సింగి మండలం జప్తి శివనూర్‌లో సెక్స్ వర్కర్ల కాలనీపై రాత్రి పోలీసులు ఆకస్మిక దాడులు జరిపి సుమారు 70మందిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు.

మార్చి

23: పాపన్నపేట మండలం కొత్తపల్లికి చెందిన డిగ్రీ విద్యార్థి ప్రశాంత్ తోటి స్నేహితులతో కలిసి హవేలీ ఘణపూర్‌లోని దేవుని చెరువులో స్నానానికి వెళ్లారు. ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందిన ప్రశాంత్ మృతదేహం లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు మెదక్‌లోని కలెక్టరేట్‌కు వచ్చి జేసీ సురేష్‌బాబు కాళ్లపై పడి ప్రాధేయపడ్డారు.

ఏప్రిల్

19: టీఆర్ఎస్ ఆవిర్భావ సభ కోసం నిధుల సేకరన కోసం మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్‌లోని చంద్రభవన్ హోటల్‌లో టీ అమ్మారు. దీంతో హోటల్ నిర్వాహకులు మంత్రికి రూ. లక్షా 10 వేల మొత్తాన్ని విరాళంగా ఇచ్చారు.



జూలై



2: సెలవు రోజు అధికారులు విశ్రాంతి తీసుకుంటారు. కానీ మెదక్ కలెక్టర్ వారాంతంలో కుటుంబీకులతో కలిసి వ్యవసాయ పనుల పరిశీలనకై వెళ్తుంటారు. మెదక్ మండలం అవుసులపల్లిలో ఓ రైతు పొలంలో కలెక్టర్ భారతిహోళికేరి వరి నాట్లు వేశారు.

13: పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు రామాయంపేట మండలం ఝాన్సిలింగాపూర్ వెళ్తూ రోడ్డుపక్కన పొలంలో నాట్లు వేస్తున్న కూలీలను చూసి డిప్యూటీస్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి తన వాహనం నుంచి దిగి పొలంలోకి వెళ్లారు. కూలీలతో కలిసి వరినాట్లు వేశారు.

సెప్టెంబరు



25: భూప్రక్షాళన కార్యక్రమాన్ని పరిశీలించేందుకు గవర్నర్ నరసింహన్ మెదక్ మండలం పాషాపూర్ గ్రామానికి వచ్చారు. అక్కడ రైతులతో మాట్లాడి సమీపంలోని గుడిసెల్లోకి వెళ్లి వారి సమస్యలు, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ఆరా తీసారు.

నవంబరు

9: నిజాంసాగర్, ఎస్సార్ఎస్పీకి ప్రభుత్వం సింగూరు నుంచి నీటిని విడుదల చేసింది. సుమారు 15 రోజుల పాటు జిల్లా మీదుగా మంజీరా జలాలు తరలివెళ్లాయి. ఈసందర్భంలో పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత ఆలయం జలదిగ్బంధంలో చిక్కుకుంది. వరద ఉధృతి కొనసాగినంత కాలం అమ్మవారి దర్శనాన్ని నిలిపివేసారు.



సంగారెడ్డి జిల్లా

జనవరి

24: సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్ పేటలో కాటమరాయుడు సినిమా షూటింగ్ జరిగింది. షూటింగ్‌లో పాల్గొన్న హీరో పవన్ కళ్యాణ్‌ను చూడడానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



మార్చి

9: మూడేళ్లలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల పనితీరుపై ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ రహస్యంగా రెండు సార్లు నిర్వహించిన సర్వే ఫలితాలను వెల్లడించడం కలకలం రేపింది. ఈ సర్వేలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సంగారెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో ఉండగా, ఉమ్మడి మెదక్ జిల్లాలో మూడోస్థానంలో నిలిచారు. మొదటి స్థానంలో గజ్వేల్ ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి కేసీఆర్, రెండోస్థానంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, నాలుగో స్థానంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, చివరి స్థానాల్లో అందోలు, పటాన్‌చెరు ఎమ్మెల్యేలు బాబుమోహన్, మహిపాల్‌రెడ్డి ఉండడం చర్చనీయాంశమైంది.

ఏప్రిల్



26 : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు రెండు దశాబ్దాల తర్వాత సంగారెడ్డి శివారులోని మల్కాపూర్‌లోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశాల్లో కేంద్ర మంత్రులు హన్సీరాజ్ గంగరాజ్, బండారు దత్తాత్రేయ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శులు మురళీధర్ రావు, సౌధాన్‌సింగ్, శాసనసభ పక్షనేత కిషన్‌రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

మే



26 : సంగారెడ్డిలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఒక్కో రైతుకు రూ.2లక్షల రుణమాఫీని ఏకకాలంలో అమలు చేస్తామని ప్రకటించారు. సమావేశంలో జిల్లా ముఖ్య నేతలు దామోదర్ రాజనర్సింహ, గీతారెడ్డి, సునీతారెడ్డి, జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జూన్

1: సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ ప్రజాగర్జన సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఇందిరమ్మను పార్లమెంట్‌కు గెలిపించిన ఈ జిల్లా ప్రజలే ఇప్పుడు కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని రాహుల్‌గాంధీ కోరారు.

2 : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో జరిగిన వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పీ.సింగ్ పాల్గొన్నారు. అవతరణ, స్వాతంత్ర్య వేడుకలకు మంత్రులు మాత్రమే హాజరై పతాకావిషరణ చేయడం సాంప్రదాయంగా వస్తున్నది. అయితే గత ఏడాది జిల్లాలో పునర్విభజన జరగడంతో జిల్లాకో మంత్రి లేకుండా పోయారు. దాంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వచ్చి పతాకావిష్కరణ చేసి, జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడం చర్చనీయాంశమైంది.

15 : వర్షాకాలం ప్రారంభంలోనే కూరిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాలు జలమయయ్యాయి. సంగారెడ్డిలోని కాలనీలు, ఇళ్లలోకి నీళ్లు వచ్చాయి. పలు చోట్ల చెట్లు, స్తంభాలు విరిగి పోయాయి. రాయికోడ్ మండలం సిరూర్‌లో పిడుగు పడి గేదె మరణించింది.

17: దేశంలోనే మొట్టమొదటి మెడికల్ డివైజ్ పార్కు అమీన్‌పూర్ మండలం సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటైంది. 250 ఎకరాల్లో ఏర్పాటైన ఈ పార్కును నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, ఐటీ శాఖ కే తారక రామారావు ప్రారంభించారు.







ఆగస్టు

17: మెడికల్ కాలేజీని సిద్దిపేటకు తరలించారంటూ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డిలో చేపట్టిన ఆమరణ దీక్షను పోలీసులు భగ్నం చేసి, అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు కాంగ్రెస్ కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.



28 : సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు.

జూలై



29 : గుమ్మడిదల మండలం అన్నారంలో ప్రీమియర్ సోలార్ పరిశ్రమ విస్తరణ, 200 ఎంవీ ఆటోమేటిక్ సోలార్ న్యూడుల్స్ యూనిట్‌ను రాష్ట్ర రవాణా మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఐటీ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

సెప్టెంబరు

6 : పుల్‌కల్ మండలం బొమ్మారెడ్డిగూడెంలో 2015 నవంబరు 28న బోరు బావి గుంతలో పడి బాలుడు బైరు రాకేశ్(3) మృతిచెందడానికి కారణమైన వారికి మెదక్ సెషన్స్ కోర్టు జడ్జి వాణి శిక్ష విధించారు. భూమి యాజమాని కుమ్మరి రాములు, రిగ్గు యజమాని కావటి వెంకటేశ్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 10,000 జరిమానా విధిస్తూ జడ్జి వాణి తీర్పు ఇచ్చారు.



అక్టోబరు

17 : ఆర్థిక ఇబ్బందులతో అమీన్‌పూర్‌లో ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం సంచలనమైంది. షేర్ బ్రోకర్‌గా పని చేసే ప్రభాకర్‌రెడ్డి ఆర్థికంగా దెబ్బతినడంతో మార్గం మధ్యలోనే విషం కలిపిన కూల్ డ్రింక్‌ను అందరికి ఇచ్చి, తాను తాగి మరణించడం హృదయ విదారకంగా మారింది.

నవంబరు



1 : కులమత రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కాకినాడ శ్రీపీఠం అధిపతి స్వామి పరిపూర్ణానంద పిలుపునిచ్చారు. నారాయణఖేడ్‌లో 300 ఏళ్ల నాటి చరిత్ర ఉన్న రామాలయ జీర్ణోద్ధరణ చేపట్టాలన్నారు. ఇక్కడి తహసీల్ మైదానంలో వేలాదిమంది ప్రజల సమీక్షంలో రాష్ట్రీయ హిందూసేన ఆవిర్భావాన్ని స్వామి పరిపూర్ణానంద ప్రకటించారు.

డిసెంబరు



27: మిస్ వరల్డ్ ఆస్రేలియా–2017 ఎస్మా వోలోదర్ రామచంద్రాపుం మండలం వెలిమెలలోని గాడియం అంతర్జాతీయ పాఠశాలకు వచ్చారు. హింసాత్మక చర్యల నుంచి బాల బాలికలకు రక్షణ కల్పించాలని ఆమె సూచించారు.

రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు: సోదరి కొడుకు - మేనల్లుడు; సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు: సోదరుడి కుమారుడు - మేనల్లుడు; సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్
నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు,
"అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు,
"అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు" అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు,
"ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్‌ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018

ఫిల్మ్ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫి, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యాక్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.

టీవీ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫి, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

Define population and community

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?

Ans. Some soil or sediment is present in secondary succession.

2. Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?

Ans. Lichens are pioneer species.

3. Give any two examples of xerarch succession.

Ans. Newly cooled larva, bare rock, desert.

4. Name the type of land plants that can tolerate the salinities of the sea.

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. Define population and community.

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.

Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.

2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. Hydrophytes show reduced xylem. Why ?

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.

Hydrophytes are 5 types based on the way of developing in water.

1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.

2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.

3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia

4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria

5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. Enumerate the morphological adaptations of hydrophytes.

Ans. Morphological adaptations in hydrophytes :

1) Roots may be absent or poorty developed.

2) In some plants submerged leaves compensate for roots.

3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots

Jr. Inter Botany

are well developed with distinct root caps.

4) In some plants, root caps are replaced by root pockets.

5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.

6) Stem is long, slender and flexible.

7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.

8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. List out the anatomical adaptations of hydrophytes.

Ans. Anatomical Adaptations :

1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.

2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.

3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.

4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).

5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.

6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.

7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.



Y.Somaprasad Reddy
Senior Faculty

4. Write a brief account on classification of xerophytes.

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.

